

ప్రజలు మావోయిస్టులకు సహకరించొద్దు

ఏసీసీ, ఏప్రిల్ 22: ప్రజలు మావోయిస్టులకు సహకరించవద్దని రామగుండం సీపీ శ్రీనివాస్ అన్నారు. సోమవారం కమిషనరేట్ హెడ్ క్వార్టర్‌లో మావోయిస్టులకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు పోరాటం చేయాల్సింది అడవిలో కాదని, ప్రజాజీవ నంలోకి వచ్చి ప్రజా సమస్యలపై చట్టబద్ధంగా పోరాడాలని చెప్పారు. మావోయిస్టుల సమాచారం తెలిస్తే సీపీ 08728-271333, మంచిర్యాల డీసీపీ 8712656503 సమాచారం అందించాలని తెలిపారు.

14 మంది అభ్యర్థుల నామినేషన్

పెద్దపల్లి, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి (ఎస్సీ) పార్లమెంటు స్థానానికి సోమవారం ఒకే రోజు 14 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. దీంతో ఇప్పటి వరకు నామినేషన్లు దాఖలు చేసిన వారి సంఖ్య 25కు చేరుకున్నది. స్వతంత్ర అభ్యర్థులుగా దుర్గం సమ్మయ్య, అక్కపాక తిరుపతి (రెండవ సెట్) ఆర్నకొండ రాజు, గడ్డం మారుతి, రాముల కార్తీక్, జుమ్మిడి గోపాల్, అంబాల మహేందర్, జనగామ నరేష్, ముల్కల్ల రాజేంద్ర ప్రసాద్, జాడి ప్రేమ్‌సాగర్ (రెండవ సెట్), దాగం సుధారాణి, ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థిగా మంద రమేష్ తలా ఒక సెట్ దాఖలు చేశారు. అదేవిధంగా స్వతంత్ర అభ్యర్థులు గద్దల వినయ్ కుమార్, బొట్ల చంద్రయ్యలు తలా రెండు సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఇప్పటి వరకు నాలుగు రోజుల్లో 25 మంది అభ్యర్థులు మొత్తంగా 31 సెట్ల నామినేషన్‌లు దాఖలు చేసినట్లు పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. నామినేషన్ల దాఖలుకు ఇంకా మూడు రోజుల సమయం ఉంది. అభ్యర్థుల సంఖ్య 16 దాటితే రెండు ఈవీఎంలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. అభ్యర్థులతో పాటు ఒకటి నోటా ఉంటుంది. మరికొంత మంది నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉందని భావిస్తున్నారు.

ఓటు హక్కు ప్రతీ ఒక్కరి బాధ్యత



ఓటరు సెల్ఫీ బోర్డును ప్రారంభిస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల కలెక్టరేట్, ఏప్రిల్ 22: లోక్‌సభ ఎన్నికల్లో అర్హులందరూ ఓటు హక్కు బాధ్యతగా వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ఓటరు సెల్ఫీ బోర్డులను సోమవారం అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, డీఆర్‌డీవో కిషన్, సహాయ కార్మిక శాఖ కమీషనర్ వినీతలతోకలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం భారత పౌరులకు కల్పించిన ఓటు హక్కు వజ్రాయుధమని చెప్పారు. సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకునే అకాశం ఓటు హక్కు ద్వారా మాత్రమే ఉంటుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు రాలేని దివ్యాంగులకు ఇంటి వద్దే ఓటు వేసే అవకాశం ఉందని చెప్పారు. జిల్లా కేంద్రంలోని బస్టాండ్ రైల్వేస్టేషన్‌లలో ఓటరు సెల్ఫీలు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి ఒక్కరు సెల్ఫీ దిగి వాట్సాప్, సోషల్ మీడియా వేదికగా అందరు ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రోత్సహించాలని సూచించారు.. కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి చిన్నయ్య, స్వీప్ సమన్వయకర్త రాంచందర్ పాల్గొన్నారు.

- అధికారులు సమన్వయంతో పనిచేయాలి

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జరగనున్న లోక్‌సభ ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన సమీకృత కంట్రోల్ రూం, సీ విజిల్, వీడియో పరిశీలన, మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ, మీడియా సెంటర్‌లను జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్, డీఆర్‌డీవో కిషన్, సహాయ కార్మిక శాఖ కమిషనర్ వినీత, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాజేశ్వర్, ఎన్నికల తహసీల్దార్ శ్రీనివాస్‌తో కలిసి తనిఖీలు చేశారు. రిజిస్ట్రర్లు, రికార్డులను పరిశీలించారు. ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సంబంధిత ఫిర్యాదుల కోసం కంట్రోల్ రూమ్‌తో పాటు టోల్‌ఫ్రీ నెంబర్ 1950, సీ విజిల్ యాప్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కార్మికులు పక్షాన పోరాడుతాం

శ్రీరాంపూర్, ఏప్రిల్ 22: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తనను గెలిపిస్తే కార్మికుల పక్షాన నిలిచి పోరాడుతానని పెద్దపల్లి బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. సోమవారం ఆయన శ్రీరాంపూర్‌లోని ఆర్‌కె 7, ఆర్‌కె న్యూటెక్ గనులపై మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు, టీబీజీకేఎస్ నాయకుడు మిర్యాల రాజిరెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తాను గతంలో కార్మికుడిగా పనిచేశానని, తనకు కార్మిక సమస్యలపై పూర్తి స్థాయిలో అవగాహన ఉందని, తనను ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్, టీబీజీకేఎస్ నాయకులు నడిపెల్లి విజిత్ రావు, కె. సురేందర్ రెడ్డి, తొంగల రమేష్, అన్వేష్ రెడ్డి, రఫీక్ ఖాన్, అడ్లకొండ రవిగౌడ్, బండి తిరుపతి, గుంట జగ్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి



గ్రాడ్యుయేషన్‌డేలో పాల్గొన్న నరేందర్‌రెడ్డి

ఏసీసీ, ఏప్రిల్ 22: విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల ఛైర్మన్ నరేందర్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆల్ఫోర్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో సోమవారం గ్రాడ్యుయేషన్‌డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన ఆల్ఫోర్స్ విద్యాసంస్థల ఛైర్మన్ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి విద్య విద్యార్థులకు ఎంతో కీలకమైందన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు వివిధ విషయాలను వినూత్నంగా తెలియపర్చి వారిలో ఆసక్తిని పెంపొందించాలన్నారు. విశ్వ విద్యాలయాల తరహాలో ఆల్ఫోర్స్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహిస్తున్నామని తెలిపారు. పరీక్షలు నిర్వహించి ప్రతిభ ఆధారంగా గ్రాడ్యుయేషన్ పత్రాలను అందజేశామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆలపించిన రైమ్స్, పజిల్స్, విద్యార్థులు చెప్పిన కథలు ఆటకట్టుకున్నాయి. కార్యక్రమంలో కరెస్పాండెంట్, ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రక్షాళన



- చర్యలు చేపట్టిన పౌర సరఫరాల శాఖ
- పీఏసీఎస్, డీసీఎంఎస్ సెంటర్లు ఔట్
- అవినీతి ఆరోపణలు మూటగట్టుకోవడమే కారణం
- పూర్తి బాధ్యతలు ఐకేపీకే అప్పగింత

మంచిర్యాల, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన వరి ధాన్యం పరులపాలు కాకుండా జిల్లా పౌర సరఫరాల శాఖ చర్యలు ప్రారంభించింది. ధాన్యం కొనుగోళ్లలో అవినీతి, అక్రమాలకు తావు లేకుండా ఉండేందుకు కేంద్రాల ప్రక్షాళనకు పూనుకుంది. గతంలో ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వపరంగా ఐకేపీతో పాటు డీసీఎంఎస్, పీఏసీఎస్‌ల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేవారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో రాజకీయ ప్రమేయం కారణంగా ఈ సంవత్సరం పౌర సరఫరాల శాఖ భారీ మార్పులు చేసింది.

262 కొనుగోలు కేంద్రాలు..

యాసంగి సీజన్‌లో జిల్లాలో రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు జిల్లా వ్యాప్తంగా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో 262 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో బెల్లంపల్లి, చెన్నూరు నియోజక వర్గాల్లో ఐకేపీ, పీఏసీఎస్, డీసీఎంఎస్ కేంద్రాలు ఉన్నాయి. పై రెండు నియోజక వర్గాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాల ఏర్పా టుకు ముందుకు రాకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో పీఏసీఎస్, డీసీఎంఎస్ కేంద్రాలను అధికారులు అనుమతించారు. ఈ సీజన్‌లో పై మూడు రకాల కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయనున్నారు. మంచిర్యాల నియోజక వర్గంలో మాత్రం కేవలం ఐకేపీ సెంటర్ల ద్వారా మాత్రమే ధాన్యం కొనుగోళ్లు చేపడుతున్నారు. నియోజక వర్గంలో పీఏ సీఎస్, డీసీఎంఎస్ కేంద్రాలను అధికారులు తొలగించారు. మంచిర్యాల నియోజక వర్గానికి సంబంధించి యాసంగి సీజన్‌లో మొత్తం 77 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. కాగా పీఏసీఎస్, డీసీఎంఎస్‌లకు స్థానం కల్పించలేదు.

85 వేల హెక్టార్లలో వరి సాగు..

ఈఏడాది యాసంగిలో జిల్లాలో 85 వేల హెక్టార్లలో వరి పంట సాగయింది. గత సీజన్‌లో జిల్లాలో 2 లక్షల 28వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. ఈ సీజన్‌లో లక్షా 75వేల మెట్రిక్ టన్నులు వస్తుందని భావిస్తున్నారు. కాగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా వరికి మద్దతు ధర గ్రేడ్-ఏ రకం రూ. 2203 ఉండగా, కామన్ వెరైటీ రూ. 2183గా ఉంది.

అవినీతికి ఆస్కారం లేకుండా

మోతీలాల్, అదనపు కలెక్టర్

యాసంగి సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా పటిష్ట చర్యలు చేపడుతున్నాం. ఇందులో భాగంగానే ఈ సీజన్‌లో మంచిర్యాల నియోజక వర్గంలో కేవలం ఐకేపీ సెంటర్ల ద్వారానే కొనుగోళ్లు ప్రారంభించాం. ఇదివరకే జిల్లా వ్యాప్తంగా అవసర మైన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాం. కేంద్రాల వద్ద మౌలిక వసతుల కల్పించాం. రైతులు కల్లాల్లోనే ధాన్యాన్ని ఎండబెట్టుకొని, చెత్తచెదారం లేకుండా చేసి, కేంద్రానికి తీసుకు వచ్చేలా అవగాహన కల్పిస్తున్నాం.



రాజకీయ జోక్యంతోనే..

గతంలో ధాన్యం కొనుగోలు చేయడంలో మితిమీరిన రాజకీయ జోక్యం కారణంగానే పీఏసీఎస్, డీసీఎంఎస్ సెంటర్లను తొలగించినట్లు తెలుస్తోంది. గతంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన వారిలో (ఐకేపీ మినహా) రాజకీయ నాయకులు, రైస్ మిల్లర్ల యజమానులు, ఫర్టిలైజర్ షాపుల నిర్వాహకులు ఉండేవారు. ఈ కారణంగా ధాన్యం నేరుగా రైతుల నుంచి ఆయా వర్గాల వారు నిర్వ హించే కొనుగోలు కేంద్రా లకే తరలి వెళ్లేవి. అక్కడ వారు తీసుకునే నిర్ణయానికి రైతులు కట్టుబడి ఉండాల్సి వచ్చేది. పంటల సాగు సమయంలో రైతులకు అవసరమైన సాగు పెట్టుబడి, ఎరువులు, ఇతర అవసరాల కోసం ఆయా వర్గాల ప్రజలపై ఆధారపడే వారు. దీంతో పంట చేతికి వచ్చిన తరువాత ఆయా వర్గాలు నిర్వహిం చే కొనుగోలు కేంద్రాల్లో విక్రయించక తప్పని పరి స్థితులు నెలకొన్నాయి. అలా ధాన్యం ఆయా కేంద్రాలకు తరలించేలా రైతులపై ఒత్తిడి పెరిగేది. దీంతో ఆయా కేంద్రాల నిర్వాహకులు తక్కు వ తూకం వేయడం, మద్దతు ధర తక్కువగా చెల్లించడం జరిగేది. అలా రైతులకు తీవ్ర నష్టం వాటిల్లేది. ఈ విధానంపై ఫిర్యాదులు అందడంతో పౌర సరఫరాల శాఖ కొనుగోలు కేంద్రాల ప్రక్షాళనకు పూనుకుంది. కాగా కొంతమంది మిల్లరు నేరుగా రైతుల నుంచి ధాన్యం సేకరించే అవకాశం ఉండటంతో కొనుగోళ్ల లక్ష్యం తగ్గకుండా చేపడుతున్న చర్యల్లో భాగంగా రెండు రకాల సెంటర్లను తొలగించారు.

రైతులకు ఇబ్బందులు కలుగకుండా..

పీఏసీఎస్, డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రాలు తొలగించడంతో రైతులపై వాటి ప్రభావం పడకుండా ఉండేందుకు అధికారులు పటిష్టమైన చర్యలు చేపడుతున్నారు. ప్రతి సీజన్‌లో ఒక్కో కొనుగోలు కేంద్రానికి కొనుగోళ్లను బట్టి రూ. 50వేల నుంచి లక్ష వరకు లాభాలు వస్తుండేవి. ప్రస్తుతం రెండు రకాల కొనుగోలు కేంద్రాలను తొలగించినందున లాభాలు రాక, ఆయా సెంటర్ల నిర్వాహకులు రైతులను, ఐకేపీ సెంటర్ల నిర్వాహకులను ఇబ్బందులు పెట్టే అవకాశం ఉండడంతో అధి కారులు అప్రమత్తమయ్యారు. ఇందులో భాగంగా అదనపు కలెక్టర్ మోతీలాల్ నిత్యం మంచిర్యాల నియోజకవర్గంలోని కొనుగోలు కేంద్రాల్లో పర్యటిస్తూ ఎప్పటికప్పుడు పరిస్థితిని అంచనా వేస్తున్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని సమీపంలోని ఐకేపీ సెంటర్‌లో మాత్రమే విక్రయించేలా చర్యలు చేపడుతున్నారు. తద్వారా తూకంలో అక్రమాలను నిరోధించడం, వెంట వెంటనే ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేయడం ద్వారా రైతులకు గిట్టుబాటు ధర అందడంతోపాటు త్వరిత గతిన నగదు బ్యాంకుల్లో జమ చేసేలా చర్యలు తీసుకుంటున్నారు.



దండేపల్లి మండలం మాకులపేటలో రైతులు, నిర్వాహకులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం

- ఎమ్మెల్యేలు ప్రేమ్‌సాగర్‌రావు, వివేక్ వెంకటస్వామి

దండేపల్లి, ఏప్రిల్ 24: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా దండేపల్లి మండలం మ్యాదరిపేట భారతీ తీర్థ ఫంక్షన్‌హాల్‌లో చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణతో కలిసి సోమవారం ఏర్పాటు చేసిన భారీ బహిరంగసభలో వారు మాట్లాడారు. వివిధ గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్, బీజేపి పార్టీల మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, పార్టీ నాయకులు, కుల సంఘాల నాయకులు వీరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికి కాంగ్రెస్ కుండువా కప్పారు. వారు మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకుఇచ్చిన ఆరు గ్యారంటి పథకాలను అమలు చేస్తున్నమని, ఆగస్టు 15లోగా రైతులకు రూ. 2లక్షల పంట రుణమాఫి చేసేందుకు కసరతు చేస్తుందన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు సూచించారు. పెద్దపల్లి ఎంపీగా గెలిపిస్తే గూడెం శ్రీసత్యనారాయణ స్వామి సాక్షిగా దండేపల్లి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాన్నాని ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణ అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, జడ్పీటీసీ గడ్డం నాగరాణి-త్రిమూర్తి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షకార్యదర్శు వెంకటేశ్వర్లు, సతీష్, ఎంపీటీసీలు శ్రీనివాస్, కమలాకర్, నవీన్, మౌనిక, మణెమ్మ, మాజీ జడ్పీ వైస్ ఛైర్మపర్సన్ ప్రవీణరెడ్డి, మాజీ ఎంపీపీలు శకుంతల, కాంతరావు, మాజీ వైస్ఎంపీపీ రాజేందర్, మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బహిరంగ సభలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యేలు, ఎంపీ అభ్యర్థి

లక్షెట్టిపేటరూరల్: కాంగ్రెస్ పార్టీతోనే ప్రజల సంక్షేమం సాధ్యం అవుతుందని మంచిర్యాల కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు అన్నారు. సోమవారం లక్షెట్టిపేటలో ఎన్నికల ప్రచార సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి , ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ, , డీసీసీ ఉపాధ్యక్షులు చింత అశోక్‌కుమార్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం, పట్టణాధ్యక్షుడు ఎండీ ఆరీఫ్, మండల అధ్యక్షుడు రమేష్, కౌన్సిలర్‌లు సురేష్ నాయక్, రందేని వెంకటేష్, సత్తవ్వ, వెంకటేష్, అమీర్ పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీ ఆదర్శప్రాయుడు

దండేపల్లి, ఏప్రిల్ 24: ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాలు నేటి యువతరానికి ఆదర్శం కావాలని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు అన్నారు. దండేపల్లి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డంవెంకటస్వామి వివేక్, పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణలతో కలిసి సోమవారం ఆవిష్కరించి గజామాల వేసి ఘనంగా నివాళ్లుర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, జడ్పీటీసీ గడ్డం నాగరాణి, పంచాయతీరాజ్ సంఘటన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి, ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్, మాజీ సర్పంచు భూక్య చంద్రకళ, పార్టీమండల అధ్యక్షుడు అక్కల వెంకటేశ్వర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం

దండేపల్లి,ఏప్రిల్ 24 : రాష్ట్రంలో సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్‌పార్టీ సేవదళ్ విభాగం పెద్దపల్లి పార్లమెంట్ ఇన్‌చార్జీ డాక్టర్ నీలకంఠేశ్వర్‌గౌడ్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా దండేపల్లి మండలం వెల్గనూర్‌లో ఇంటింటా కాంగ్రెస్ పార్టీ కరపత్రాలతో ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో రాజమౌళి, లింగ మూర్తి, రాజు, జంగు, యాకుబ్‌రెడ్డి, చంద్రమోహన్, తిరుపతి, మల్లేష్ పాల్గొన్నారు.

అంబలి కేంద్రం ప్రారంభం

ఏసీసీ, ఏప్రిల్ 22 :పట్టణంలోని మార్కెట్ ఏరియాలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని సోమవారం స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు , పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణలు ప్రారంభించారు. కార్యక్రమంలో అనిల్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

ఏసీసీ, ఏప్రిల్ 22: నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం, హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ గచ్చిబౌలి హైదరాబాద్‌లో టూరిజం కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పర్యాటక శాఖ ఇన్‌చార్జీ, జిల్లా యువజన క్రీడ శాఖ అధికారి కీర్తి రాజ్‌వీర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్, బీబీఏ , బీఎస్సీ కోర్సులు పూర్తి చేసిన వారు దరఖాస్తు చేసుకు నేందుకు అర్హులని తెలిపారు.. వివరాల కోసం 9440816071లో సంప్రదించాలని సూచించారు.

స్ట్రాంగ్‌రూంను తనిఖీ చేసిన కలెక్టర్, సీపీ

ఏసీసీ, ఏప్రిల్ 22: మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంను జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, రామగుండం సీపీ శ్రీనివాస్‌లు సోమవారం తనిఖీ చేశారు. కార్యక్రమంలో మంచిర్యాల ఆర్డీవో రాములు, అదనపు కలెక్టర్ మోతిలాల్ పాల్గొన్నారు.

చెన్నూరు: కిష్టంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఈవీఎం స్ట్రాంగ్ రూంలను సోమవారం రామగుండం సీపీ శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్‌లు పరిశీలించారు. కార్యక్రమంలో డీసీపీ అశోక్‌కుమార్, ఏసీపీ ప్రకాష్, స్పెషల్ బ్రాంచ్ ఏసైఈపీ రాఘవేంద్రరావు, శ్రీరాంపూర్,చెన్నూరు సీఐలు మోహన్, రవీందర్, ఎస్ఐలు రాజేందర్,రాములు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో హద్దు మీరితే కఠిన చర్యలు

కోల్‌సిటీ, ఏప్రిల్ 22: రామగుండం పోలీస్ కమిషరేట్ పరిధిలో సోషల్ మీడియాలో రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టడం ఎక్కువైందని, హద్దు మీరితే కఠిన చర్యలు తీసుకుంటామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ హెచ్చరించారు. ఎన్నికల్లో నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా జరుగుతుందన్నారు. కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో 16ఎస్ఎస్‌టీ, 17 ఎఫ్ఎస్‌టీ టీములు పని చేస్తున్నాయని చెప్పారు. మద్యం, గంజాయిపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. మంచిర్యాల జిల్లా నుంచి మహారాష్ట్ర ఎన్నికలకు సరఫరా చేస్తున్న లిక్కడ్ లోడ్‌ను పట్టుకున్నామన్నారు. దీని విలువ రూ.6.71లక్షలు ఉంటుందన్నారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో 9.14లక్షల విలువ గల మద్యం, 10.69కిలోల గంజాయి, రూ.50.2లక్షల విలువ గల నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. మొత్తంగా రూ.63.45లక్షల విలువ గల నగదు, మద్యం, గంజాయి సీజ్ చేశామన్నారు. డ్రోన్ల ద్వారా ఎప్పటికప్పుడు శాంతి భద్రతను పర్యవేక్షించేందుకు ఆపరేషన్ గరుడ చేపట్టామని పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. రామగుండం, పెద్దపల్లిల్లో అమలు చేసేందుకు రూ.2.5లక్షలు అవసరమని, ఇప్పటికే లక్ష ఓ బ్యాంకు మేనేజర్ సహకారమందించారన్నారు. త్వరలోనే పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.

ప్రతీ వాహనాన్ని తనిఖీలు నిర్వహించాలి

కోటపల్లి, ఏప్రిల్ 22: అప్రమత్తంగా ఉంటూ ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని రాపన్‌పల్లి సరిహద్దులోని అంతర్రాష్ట్ర చెక్‌పోస్టును జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్‌తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసులకు , అధికారులకు పలు సూచనలు చేశారు. మహారాష్ట్ర , ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, బస్సులను, ద్విచక్రవాహనాలను సైతం తనిఖీలు చేయాలన్నారు. వాహనాల తనిఖీలు నిర్వహించే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, రాత్రి సమయంలో రేడియం జాకెట్‌లు ఉపయోగించాలని చెప్పారు. వాహనాల తనిఖీల సమయంలో వివరాలు నమోదు చేసి రిజిస్టర్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ అశోక్‌కుమార్, మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేందర్‌రావు, శ్రీరాంపూర్ సీఐ మోహన్, చెన్నూరు సీఐ రవీందర్, కోటపల్లి, భీమారం ఎస్సైలు రాజేందర్, రాములుతో పాటు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

यूनियन बैंक Union Bank of India

ప్రాంతీయ కార్యాలయము, కరీంనగర్ - 505001

ఫోన్: 0878-2235664, 2261292

ఖాతాదారులకు ప్రకటన

మా ఖాతాదారులకు మా సేవలను బలోపేతం చేయు ప్రయత్నంలో మా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా **చెన్నూర్ శాఖ,** తేది: 29.04.2024 నుండి దిగువ చిరునామా వద్ద నూతన విశాలమైన ప్రాంగణంకు మార్చబడుచున్నదని మా ఖాతాదారులకు తెలియచేస్తున్నాం.

మారుస్తున్న శాఖ చిరునామా	శాఖ కొత్త చిరునామా
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చెన్నూర్ శాఖ 7-15(పాతది), 16-13 (క్రొత్తది), వాటర్ ట్యాంక్ ఎదురుగా, మేయిన్ రోడ్, చెన్నూర్	యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చెన్నూర్ శాఖ ఇ.నెం. 7-91/5 చెన్నూర్, చెన్నూర్ మున్సిపాలిటీ, మంచిర్యాల జిల్లా-504201

మా ఉత్తమసేవలను యథాతథంగా కొనసాగిస్తామని మీకు భరోసా ఇస్తున్నాము.

Sd/-
డిప్యూటీ జనరల్ మేనేజర్

నకిలీ వేలిముద్రల రాకెట్

ప్రధానమంత్రి కౌసల్యా కేంద్రంలో

- వివరాలు వెల్లడించిన రామగుండం సీపీ శ్రీనివాస్

ఏసీసీ, ఏప్రిల్ 22: కేంద్రప్రభుత్వం నిరుద్యోగులకు శిక్షణనిచ్చి ఉపాధి కల్పించేం దుకు ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి కౌసల్య కేంద్రం (పీఎంకేకే) సెంటర్లు నిర్వాహ కులు నిరుద్యోగులకు శిక్షణ ఇవ్వకున్నా నకిలీ వేలిముద్రలు సృష్టించి హాజరును ప్రభుత్వానికి పంపి లక్షల రూపాయలు దండుకున్నారు. కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రామగుండం సీపీ శ్రీనివాస్ వివరాలు వెల్లడించారు. ప్రధానమంత్రి కౌశల్ కేంద్ర్ పథకం ద్వారా నిరుద్యోగయువతలో నైపుణ్యాలు పెంపొందించి ఉపాధి కల్పించడానికి పలు కోర్సులను అందిస్తుంది. ఈ స్కీంను మధ్య ప్రదేశ్‌లోని భోపాల్‌లో ఉన్న అల్టిమేట్ ఎనర్జీ రీసోర్స్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ ద్వారా దేశంలోని నిరుద్యోగుల్లో స్కిల్ డెవల ప్‌మెంట్ పెంపొందించే బాధ్యతను ప్రభుత్వం అప్పగించింది. ఈ సంస్థకు సంబంధించి తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్‌లోని మధురానగర్‌లో కార్యాలయాన్ని ఏర్పాటు చేసింది. భోపాల్ హెడ్ ఆఫీస్ ఆర్గనైజర్‌గా సాహిల్ వలీ, హైద్రాబాద్ ఆఫీస్ ఇన్‌చార్జీగా ఆవునూరి శ్రీనివాస్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ లోని ఆఫీస్ పరిధిలో రాష్ట్రంలోని మంచిర్యాల, హుజూర్‌నగర్,జనగామల్లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేశారు. మంచిర్యాల సెంటర్ ఆర్గనైజర్‌గా నాగర్ కర్నూలు జిల్లాకు చెందిన మల్లికార్జున్ అనే వ్యక్తి పనిచేస్తున్నారు. 2020 నుంచి ఏడాదికి 320 మంది చొప్పున ప్రతి సెంటర్‌లో నిరుద్యోగులకు కోర్సుల్లో ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు.యువకులకు ట్రైనింగ్ ఇచ్చినందుకు కేంద్ర ప్రభుత్వం ఒక్కో యువకునికి రూ. 13 వేల చొప్పున నిధులు మంజూరు చేస్తుంది. ఈ సంవత్సరం ఒక్కో సెంటర్‌లో 720 మందికి రూ. 13 వేల చొప్పున చెల్లించేందుకు కేంద్రం ముందుకు వచ్చింది. కోర్సులకు హాజరయ్యే వారి హాజరు శాతం ఆధారంగా సెంటర్లకు నిధులు అందుతున్నాయి. మంచిర్యాలలోని సెంటర్‌లోఈ సంవత్సరం 300 మంది అభ్యర్థులు పేర్లు నమోదు చేసుకున్నప్పటికీ అందులో 50 మంది మాత్రమే తరగతులకు హాజరవుతున్నారు. దీంతో సెంటర్‌కు నిధులు తక్కువగా కేటాయించబడుతున్నాయి. సంస్థకు రాబడి తగ్గుతుందని భోపాల్‌లోని హెడ్ ఆఫీసర్ నిర్వహకులు సాహిల్‌వలీ, , హైదరాబాద్ ఆఫీసర్ ఇన్‌చార్జీ ఆవునూరి శ్రీనివాస్ సూచనలమేరకు మంచిర్యాల సెంటర్ ఇన్‌చార్జీ మల్లికార్జున్ తనకు పరిచయస్తుడైన నర్సంపేటకు విజయ్, సలీంజాఫర్, వెంకటేశ్వర్లు సహాయంతో తరగతులకు హాజరు కాని 250 మంది అభ్యర్థుల ఫేక్ ఫింగర్ ప్రింట్‌లను తయారు చేశారు. గైర్హాజరైన అభ్యర్థుల అటెండెన్స్‌ను కూడా ఫేక్ ఫింగర్ ప్రింట్‌ల ద్వారా బయోమెట్రిక్‌లో నమోదు చేసి కేంద్రానికి రిపోర్టులు అందించి నిధులు కాజేస్తున్నారు. ఈ స్కాం గురించి తమకు సమాచారం అందించడంతో టాస్క్‌ఫోర్స్‌పోలీసులను రంగంలోకి దించి సెంటర్‌లో తనిఖీలు నిర్వహించి ఆఫీస్ ఇన్‌చార్జీని విచారించడంతో అవకతవకలు బయటపడ్డాయని, ఆఫీస్‌లోని ఫేక్ ఫింగర్‌ప్రింట్‌లు, ఆఫీస్ రికార్డులను జప్తు చేసి విచారణ జరుపుతున్నామని పేర్కొన్నారు. మల్లికార్జున్, సలీం జాఫర్, వెంకటేష్‌లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి ఫేక్ ఫింగర్ ప్రింట్‌లు తయారు చేసే సామాగ్రిని రికవరీ చేసినట్లు తెలిపారు. ఈ స్కాంలో ముఖ్య సూత్రదారులైన భోపాల్‌కు చెందిన సాహిల్ వలీ, హైదరాబాద్‌కు చెందిన ఆవునూరి శ్రీనివాస్‌ను తదుపరి విచారణ అనంతరం అరెస్టు చేయనున్నట్లు సీపీ తెలిపారు. సమావేశంలో డీసీపీ అశోక్‌కుమార్, పట్టణ సీఐ బన్సీలాల్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీ శ్రీనివాస్

సదా మీ సేవలో ఆంధ్రజ్యోతి

అ చిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి **చందాదారులు** గా చేరాలనుకుంటున్నారా!

అయితే దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితె చాలు మా సిబ్బంది తక్షణం వచ్చి మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు.

పత్రిక పంపిణీలో మీకు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

మంచిర్యాల : 94929 68431

బెల్లంపల్లి : 77806 58811

కుమ్రంభీం ఆసిఫాబాద్ : 84639 54674

C.O : 99854 11276

ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

రేపటి నుంచి బడులకు సెలవులు

కాసిపేట, ఏప్రిల్ 22: పాఠశాలలకు బుధవారం నుంచి బడులకు ప్రభుత్వం సెలవులు ప్రకటిం చనుంది. సోమవారంతో ఎస్ఏ 2 పరీక్షలు ముగిశాయి. మంగ ళవారం పేరెంట్స్ మీటింగ్ నిర్వహించి ప్రోగ్రెస్ కార్డులు అంద జేయనున్నారు. బుధవారం నుంచి జూన్ 11 వరకు సెలవులు ప్రకటించారు.

పాఠశాలలను సందర్శించిన ఎంపీడీవో

భీమారం, ఏప్రిల్ 22: ఆరేపల్లి, ఎల్కేశ్వరం, పోలంపల్లి, మద్దికల్ గ్రామాల్లోని ప్రభు త్వ పా ఠశాలలను సోమవారం ఎంపీడీవో రాథోడ్ రాధ సందర్శించారు. ఆమె మాట్లాడుతూ అమ్మఆదర్శ పాఠశాలల పథకంలో భాగంగా వివిధ పనులకు నిధులు మంజూరైన దృష్ట్యా పనులను జూన్ మొదటి వారంలోగా పూర్తి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.

నాలాలో పడి యువకుడిమృతి

ఏసీసీ, ఏప్రిల్ 22: పట్టణంలోని ఎన్టీఆర్‌నగర్‌కు చెందిన తగరపు భిక్షపతి (38) ప్రమాదశాత్తూ నాలాలో పడి సోమవారం మృతిచెందాడు. ఎస్సై మహేందర్ తెలి పిన వివరాల ప్రకారం భిక్షపతి కూలీ పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. సోమవారం సాయంత్రం పని ముగించుకుని ఇంటికి వెళ్లే మార్గంలో ఎల్ఐసీ కాలనీ సమీపంలో రోడ్డుపై నిర్మించిన మోరీ గద్దెపై కూర్చుని కళ్లు తిరిగి నాలాలో పడ్డాడు. నాలా లోతుగా ఉండి నీరు లేకపోవడంతో మెడలు విరిగి మృతిచెందాడన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కాంగ్రెస్‌ను ఆదరించాలి

హాజీపూర్, ఏప్రిల్ 22 : పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు అనా రు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రచార సభలో ఆయన మాట్లాడారు.. అనంతరం మండ లంలోని అన్ని గ్రామాల నుంచి సుమారు 300 మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వివేక్‌వెంకట స్వామి, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ, మండల అద్యక్షుడు తోట రవి తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

హాజీపూర్, ఏప్రిల్ 22: మండలంలోని పడ్తన్‌పల్లి ఆర్అండ్ కాలనీలో నూతనంగా నిర్మించిన ఆలయంలో భక్తాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా సోమవారం వేద పండితులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు అన్నదానం నిర్వహించారు. ఈ పూజలు మంగళ,బుధవారాలు కొనసాగుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

దండేపల్లి: దండేపల్లి మండలం మదాపూర్ గ్రామ శివారులో నూతనంగా నిర్మించిన మాడేలయ్య స్వామి విగ్రహం ప్రతిష్ఠ సందర్భంగా ఇటిక్యాలకు చెందిన వేదపండితులు శ్రీధర్‌చార్యులు, రమనందస్వామి ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు మందపల్లి వెంకటేష్, సతీష్, బుచ్చన్న, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల మేరకు ధాన్యం కొనుగోలు చేయాలి


దండేపల్లి, ఏప్రిల్ 22: ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిబంధనలు పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) సబావత్ మోతీలాల్ అన్నారు. సోమవారం ఆయన మండలంలోని మాకులపేట వరిధాన్యం కొనుగోలు కేంద్రం, లింగాపూర్ రామ్‌లక్ష్మణ్ రైసుమిల్లును సందర్శించి మాట్లాడారు.

ఈనెల 26న బ్రహ్మాండమైన విడుదల



GANESH BHARI 9296509333

ఈనెల 26న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
జగదాంబ 70 ఎంఎం ఎ/సి - ఘట్‌కేసర్
First Air Conditioned theatre with Dolby atmos in hyderabad (Single Screen)
రాజధాని 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | అంజలి 70ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్
మరియు మీ అభిమాన థియేటర్లలో
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

ఈనెల 26న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ | ఏసియన్ సత్యం - అమీర్‌పేట్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఏ.ఎం.బి. - గచ్చిబౌలి
మరియు మీ అభిమాన థియేటర్లలో
DREAM GATE PRODUCTIONS THROUGH V.R.KOLLI 9849761038

RE-RELEASE BLOCKBUSTER
FAST FILLING ALL OVER LOWEST TICKET RATES



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
11.00,2.00,6.00,9.00
దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00am | సాయిరాం 70 - మల్కాజ్‌గిరి 8.00am
GLOBAL CINEMAS RELEASE

ఈనెల 25న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
తారకరామ 70ఎంఎం ఎ/సి - కాచిగూడ | మెగా 70ఎంఎం ఎ/సి- దిల్‌సుఖ్‌నగర్
భ్రమరాంబ 70ఎంఎం - కూకట్‌పల్లి | శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ
మహాలక్ష్మి 70ఎంఎం - కొత్తపేట | సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం | సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్ | స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
రంగ 70ఎంఎం - జీడిమెట్ల | BR హైటెక్ - మాదాపూర్ | శ్రీ రమణ 35 ఎ/సి - అంబర్‌పేట
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ | ఆరాధన 70 ఎ/సి - తార్నాక | సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ | గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ | శారద 70 ఎంఎం ఎ/సి - కాప్రా | శ్రీలక్ష్మి క.మం 70 - అల్వాల్ | ముకుంద్ 70 - మేడ్చల్
మరియు మీ అభిమాన థియేటర్లలో
GLOBAL CINEMAS RELEASE

HIT SUPER HIT నేడే చూడండి



సప్తగిరి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి 70ఎంఎం - కొత్తపేట 2.30,9.45
SUCHIN CINEMAS THRO NTR CINEMAS 9030161717

విజయవంతమైన 4వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.15,2.30,6.00,9.15

విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.30



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

ఎమ్మెల్యేపై కేసు నమోదు

ఏసీసీ, ఏప్రిల్ 22: మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావుపై ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కేసు నమోదైంది. ఈ నెల 11న మంచిర్యాల జిల్లా కేంద్రంలోని అండాళమ్మ కాలనీ వద్ద ఉన్న ఈద్గాలో నిర్వహించిన రంజాన్ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేరు ఉచ్చరించారని దీనిపై ఓ దినపత్రికలో కాంగ్రెస్‌కు కోడ్ వర్తించదా అనే శీర్షికన వచ్చిన కథనం ప్రచురితమైంది. స్పందించిన ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ టీం సభ్యురాలు రేష్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై సుబ్బారావు శుక్రవారం కేసు నమోదు చేశారు.

కూలీలకు పనులు కల్పించాలి

వేమనపల్లి, ఏప్రిల్ 22: ప్రతి గ్రామంలో ఉపాధిహామీ కూలీలకు పనులు కల్పించాలని ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి సూచించారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ. 300 గరిష్ఠ కూలీ పొందేలా కూలీలకు కొలతలు ఇవ్వాలని తెలిపారు. సమావేశంలో ఎంపీవో శ్రీపతి బాపు, ఏపీవో సత్యప్రసాద్, ఈసీ మధుకర్ పాల్గొన్నారు.

చోరీ కేసులో నిందితుల అరెస్టు

బెల్లంపల్లి, ఏప్రిల్ 22: చోరీ కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు ఏసీపీ రవికుమార్ తెలిపారు. సోమవారం రూరల్ సీఐ కార్యాలయంలో వివరాలను వెల్లడించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంగనర్ జిల్లా రేకుర్తి గ్రామానికి చెందిన ఆంజనేయులు చింతగింజల వ్యాపారం కోసం తన సొంత ఆటోలో బెల్లంపల్లికి వచ్చి పగటి సమయంలో గ్రామాల్లో చింతగింజలు కొని రాత్రి బెల్లంపల్లి పట్టణంలోని పెట్రోలు బంకులు, రైల్వేస్టేషన్ సమీపంలో నిద్రిస్తున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 20న రాత్రి రైల్వేస్టేషన్ సమీపంలోని పెట్రోల్ బంక్ ఆవరణలో నిద్రిస్తుండగా ముగ్గురు వ్యక్తులు వచ్చి తనను కొట్టి రూ. 10,200 నగదును దొంగలించారని బాధితుడు టూ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామన్నారు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితులైన బెల్లంపల్లికి చెందిన సిరిగి మహంకాళి, లెక్కల శివ ప్రసాద్, మోట సింహాచలంలను సోమవారం అదుపులోకి తీసుకుని విచారించగా నేరం ఒప్పుకున్నారన్నారు. నిందితుల వద్ద నుంచి రూ. 3 వేల నగదు, మోటార్‌సైకిల్, మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. పోలీసులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

కోటపల్లి, ఏప్రిల్ 22: ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిక్షణకు పాటుపడాలని అటవీ అభివృద్ధి సంస్థ మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్‌కుమార్ అన్నారు. ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మండలంలోని సర్వాయిపేట అటవీ అభివృద్ధి సంస్థ నీలగిరి ప్లాంటేషన్‌లో ప్లాస్టిక్ వ్యర్థాలను సిబ్బంది సహాయంతో తొలగించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫీల్డ్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, సిబ్బంది సాయికిరణ్, లచ్చన్న, ఓదెలు పాల్గొన్నారు.

గ్రామాల్లో పర్యటించిన డీపీవో

చెన్నూరు, ఏప్రిల్ 22 : మండలంలోని కిష్టంపేట, బావురావుపేట గ్రామాల్లో సోమవారం డీపీవో వెంకటేశ్వర్‌రావు పర్యటించారు. . గ్రామాల్లోని నీటి ఎద్దడి లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఏపీవో అజ్మత్ ఆలీ, పంచాయతీ కార్యదర్శులు దివ్యా, దివాకర్‌రావు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సేవలు అభినందనీయం

మందమర్రిటౌన్, ఏప్రిల్ 22: ప్రజల కోసం ప్రజా సేవ వెల్ఫేర్ సొసైటీ సేవలు అభినందనీయమని మందమర్రి సీఐ శశిధర్‌రెడ్డి అన్నారు. సోమవారం సొసైటి 5వ ఆవిర్భావం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి సీఐ అతిథిగా హాజరై మా ట్లాడారు. సొసైటీ అధ్యక్షుడు అజుమొద్దీన్, ఉపాధ్యాక్షుడు ప్రభుదేవ్, రాజు, సంజయ్, జావేద్‌ఖాన్, ఇసాక్, గోపాల్, అన్వేష్, తిరుమల్‌రెడ్డి, రాంబాబు పాల్గొన్నారు.





కార్చిచ్చుకు కారణాలెన్నో?


కాసిపేట అటవీ ప్రాంతంలో అంటుకున్న మంటలు (ఫైల్)

- అడవుల్లో చెలరేగుతున్న మంటలు
- మానవ తప్పిదాలే అధికం


బ్లోయర్‌తో ఫైర్‌లైన్ వేస్తున్న సిబ్బంది (ఫైల్)

నస్పూర్, ఏప్రిల్ 22: ఒక్కప్పుడు ఆదిలాబాద్ అంటే అడవులు.. అడవుల ఖిల్లాగా పెరొం దిన ఉమ్మడి జిల్లాలో కార్చిచ్చు కారణంగా సంపద అక్కడకడ కాలిబూడిదైపోతోంది. ఇక్కడి అడవులు ఉష్ణ మండల ఆకులు రాల్చే అడవులు.. సహజంగా వసంత కాలంలో చెట్ల ఆకులు రాలి ఆ తర్వాత కొత్త చిగురులు వస్తాయి. వేసవి కాలంలో ఆధిక ఉష్ణో గ్రతకు ఎండిన ఆకులకు నిప్పంటుకుని అక్కడక్కడ తగలబడుతుంటాయి. ఈ కార్చిచ్చుకు కారణాలు ఏవైనా విలువైన అటవీ సంపదకు నష్టం కలుగుతోంది. ఈ ప్రమాదాల్లో ప్రకృతి సంపద కాలి బూడిదవుతోంది. సహజ సిద్ధంగా జరిగే ప్రమాదాలు కొన్నయితే మానవ తప్పిదాల కారణంగా మరికొన్ని జరుగుతున్నాయి. దీని వలన అటవీ సంపదకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో అటవీ దాదాపు విస్తీర్ణం 16,128 చ.కి, ఇందులో సుమారు 6,8 9,512 హెక్టర్లలో అడవులు విస్తరించి ఉన్నాయి. జిల్లాలోని అటవీ ప్రాంతంలో ఏదో చోట అగ్ని ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి.

● వాహనదారుల నిర్లక్ష్యంతో..

అటవీ మార్గం గుండా గ్రామీణ ప్రాంతాలకు ప్రయాణించే వారు చుట్టా, బీడీలు, సిగరేట్లు తాగి నిర్లక్ష్యంగా పారేస్తారు. ఎండిన ఆకుల మధ్య పడిన పీకలు ఆకులకు నిప్పు వ్యాపించి మంటలు ఎగసిపడుతాయి. కొందరు తునికాకు కోసం కూడా ఎండిన ఆకులకు నిప్పుపెడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇప్ప పువ్వు సేకరణకు ఇదే అనువైన సమయం కావడం వలన ఇప్పచెట్ల కింద ఉన్న చెత్తను తొలగించకుండా కాల్చివేస్తారు. ఇప్ప చెట్ల వద్ద ఇప్ప పువ్వు ఎరుతున్న సమయంలో వెలుగు కోసం, జంతువులు రాకుండా జాగ్రత్త కొరకు మంట పేడుతారు. పువ్వు సేకరించి మంటను ఆర్పకుండా వదిలి వెళ్లడం వలన చుట్టు ప్రక్కల వ్యాప్తి చెందుతాయి. కొందరు వేటగా ళ్ల జంతువుల వేట కోసం అడవుల్లో మంటలు పెడుతుంటారు.

వనంలో ఎలగడి..

సహజంగా వేసవి కాలంలో గుట్టల్లో జంతువులు పరుగెత్తినప్పుడు చిన్న చిన్న రాళుకల దొర్లడం ఒక రాయి మరో రాయి మీద పడి రాపిడికి గురై నిప్పు రాజుకుంటుంది. దీనిని సహజంగా గ్రామీణ ప్రాంతాల్లో 'ఎలగడి' మంట అంటారు. అలాగే వెదురు చెట్ల మధ్య ఒక్కదానికొకటి తగిలి రాపిడి కారణంగా మంటలు ఉత్పన్నమవు తాయి. కొన్ని అగ్ని ప్రమాదాలు సహజంగా జరుగుతుండగా మరికొన్ని మానవ తప్పిదాలే కారణాలవుతున్నాయి. మంటల కారణంగా అడవి తల్లి ఒడిలో జీవిస్తున్న పక్షులు, జంతువులు, కీటాకాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. పక్షులు చెట్లలో పెట్టి గూళ్లు, గుండ్లు వాటి ఆవాసాలు నాశనమవుతున్నాయి. ఎన్నో చెట్ల విత్తనాలు కాలిపోతున్నాయి. రకరకాల జాతుల విత్తనాలు మంటల్లో కాలిపోవడంతో ఆయా జాతుల పునరుత్పత్తి జరగడంలేదు. వృక్షాల కింద మొలసిన మొక్కలు మంటల కారణంగా మాడిపోవడంతో నానాటికీ అడవుల్లో విలువైన చెట్ల జాతులు అంతరించిపోతున్నాయి. జంతువులకు గడ్డి లభించక అటవీ ప్రాంతాలను వలసలు వెళ్లతున్నాయి. సహజ సిద్ధంగా మొలసిన మొక్కలు స్థానంలో కొన్ని చోట్ల ప్లాంటేషన్ ద్వారా మొక్కలను నాటాల్సిన పరిస్థితి వచ్చింది.

● ప్రమాదాల నియంత్రణకు..

అడవుల్లో జరుగుతున్న అగ్ని ప్రమాదాలను నియంత్రించడానికి అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఆయా బీట్‌లో జరిగే ప్రమాదాలను వెంటనే తెలుసుకునేందుకు శాటిలైట్ పద్ధతి (జీపీఎస్ సిస్టమ్) అటవీ శాఖ వినియోగిస్తోంది. ప్రమాదాలను నియంత్రించడానికి బ్లోయర్ యంత్రాలను అటవీ శాఖ రంగంలోకి తీసుకొచ్చింది. అడవుల్లో మంటలను అదుపు చేయడానికి సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేశారు. ఎక్కడి నుంచి సమాచారం వచ్చిన తక్షణమే స్పందించే విధంగా ఏర్పాట్లు చేశారు. నివారణ కోసం ఫైర్‌లైన్స్ ఏర్పాటు చేశారు. బ్లోయర్ యంత్రాలను ఉపయోగిస్తున్నారు.



● ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం..

అటవీ ప్రాంతంలో అగ్ని ప్రమాదాల నివారణకు ముందస్తుగా బ్లోయర్లను వినియోగిస్తున్నాం. మంటలు వ్యాప్తి చెందకుండా ఫైర్‌లైన్స్ ఏర్పాటు చేస్తున్నాం. ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు జాగ్రత్తలను వివరిస్తూ గ్రామాల్లో చాటింపు వేయిస్తున్నాం.

- సురేష్‌కుమార్, అటవీఅభివృద్ధి సంస్థ మేనేజర్, మంచిర్యాల



● వెంటనే మంటలు ఆర్పివేస్తున్నాం..

అటవీ ప్రాంతంలో ఎక్కడైనా మంటలు వ్యాప్తి చెందాయని సమాచారం వచ్చిన వెంటనే చేరుకుని ఆర్పివేస్తున్నాం. తమ ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. గతంలో కంటే ప్రమాదాలు చాలా వరకు తగ్గిపోయాయి. అక్కడక్కడ చిన్న చిన్న ప్రమాదాలు జరుగుతున్నాయి. తొందరగానే చేరుకుని మంటలను నియంత్రిస్తున్నాం.

- రత్నకర్‌రావు, ఎఫ్ఆర్‌వో, మంచిర్యాల

కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

బెల్లంపల్లి, ఏప్రిల్ 22: పట్టణంలోని ఎస్సీ కమ్యూనిటీ హాలును కబ్జాదారుల నుంచి కాపాడాలని కోరుతూ సోమవారం దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. నాయకులు మాట్లాడుతూ కౌన్సిలర్లు గెల్లి రాయలింగు, శంకర్‌సింగ్‌లు ఎస్సీ కమ్యూనిటీ హాలును కబ్జా చేయడానికి ప్రయత్నిస్తు న్నారని, వీరిపై చర్యలు తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో చిలుక రాజనర్సు, కలాలి నర్సయ్య, సబ్బని రాజనర్సు, మల్లేష్, పాల్గొన్నారు.

రేషన్‌బియ్యం పట్టివేత

కాసిపేట, ఏప్రిల్ 22: మండలంలోని కోమటిచేను వద్ద సోమవారం అక్రమంగా రవాణా చేస్తున్న పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు కాసిపేట ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు. సుల్తానాబాద్‌కు చెందిన తూర్పాటి మహేష్ అనే వ్యక్తి ప్రజల వద్ద నుంచి రేషన్ బియ్యం కొనుగోలు చేసి ఆటోలు మహారాష్ట్రకు తరలిస్తుండగా కోమటిచేను వద్ద పట్టుకున్నామన్నారు.

వాచ్‌మెన్‌పై విద్యార్థినుల ఫిర్యాదు

బెల్లంపల్లి, ఏప్రిల్ 22: మైనార్టీ గురుకుల పాఠశాలలో విధులు నిర్వహించే నేహాల్ అనే వాచ్‌మెన్ పాఠశాలలోని విద్యార్థినుల పట్లఅసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని సోమవారం తల్లిదండ్రులతో కలిసి పలువురు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వాచ్‌మెన్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఘనంగా లెనిన్ జయంతి

మంచిర్యాల కలెక్టరేట్, ఏప్రిల్ 22 : జిల్లా కేంద్రంలోని గర్మిళ్లలో కామ్రేడ్ లెనిన్ జయంతి వేడుకలను సోమవారం సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కార్య దర్శి దేవరాజ్, రాములు, రమాదేవి, దేవయ్య పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత

కన్నెపల్లి, ఏప్రిల్ 22: సెల్‌ఫోన్ పోగొట్టున్న వ్యక్తికి సెల్‌ఫోన్‌ను గుర్తించి అందిం చామని ఎస్సై గంగారాం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ కన్నెపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని వీగాంకు చెందిన కారేము సాయిరాం తన ఫోన్‌ను ఈ నెల 5న పోగొట్టుకున్నాడని చెప్పారు. . పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్‌ను గుర్తించి సోమవారం పోలీస్‌స్టేషన్‌లో అందజేశామని తెలిపారు.

బీజేపీ నాయకుల ప్రచారం

తాండూర్, ఏప్రిల్ 22: మండలంలోని ద్వారకాపూర్ గ్రామంలో మండల బీజేపీ అధ్యక్షుడు దూడపాక భరత్ కుమార్ ఆధ్వర్యంలో నాయకులు ఇంటాంటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి శ్రీకృష్ణదేవ రాయలు, చిరంజీవి, మల్లేష్, తుకారం, చంద్రయ్య, ప్రదీప్, రవీందర్ పాల్గొన్నారు.

సేవలతోనే సమాజంలో గుర్తింపు


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాహుల్

కోటపల్లి, ఏప్రిల్ 22: విధుల్లో భాగంగా సేవలు చేయడం ద్వారానే ఉద్యోగులు సమాజంలో గుర్తింపు పొందుతారని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ అన్నారు. సోమవారం మండలంలోని పారుపెల్లి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం గుండేటి యోగేశ్వర్ ఈ నెల 30న పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా పారుపెల్లిలో ఏర్పాటు చేసిన పదవీ విరమణ సన్మానసభలో జిల్లా విద్యాధికారి యాదయ్యతో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో సెక్టోరల్ అధికారులు చౌదరి, గోదారి యశోద, శ్రీనివాస్, సత్యనారాయణమూర్తి, రాజ్‌కుమార్, డీఎస్‌వో మధుబాబు, పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్, ఎంఈవో తిరుపతిరెడ్డి, ఎంఎస్‌వో వెంకటేశ్వర్లు, డీసీఈబీ సెక్రటరీ భీంరావు, మాజీ ఎంఈఓలు జగన్, రాజేశ్వర్, ఎస్ఏ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

'సువిధ'తో సులువుగా..

● ఎన్నికల వేళ ఆన్‌లైన్‌లో అనుమతులు ● సభలు, సమావేశాల నిర్వహణకు యాప్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ..
● ఆపై అనుమతుల జారీ



పెంచికలపేట, ఏప్రిల్ 22: లోక్‌సభ ఎన్నికల సమరం ఊపందుకుంది. ఎన్నికల నోటిఫికేషన్ గత గురువారం విడుదల కాగా ఇప్పుడిప్పుడే నామినేషన్లు దాఖలవుతున్నాయి. ఈ నేపథ్యంలో బరిలోకి దిగే అభ్యర్థులు సభలు, సమావేశాలు, ర్యాలీల నిర్వహణకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఈ నేపథ్యం పారదర్శకతతో పాటు అభ్యర్థులకు సులువయ్యేలా కేంద్రఎన్నికల సంఘం 'సువిధ' పేరిట యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇప్పటికే యాప్‌ను వినియోగించేలా రాజకీయ పార్టీల నాయకులకు అధికారులు అవగాహన కల్పించారు. యాప్ ద్వారా దరఖాస్తులు, అనుమతుల జారీవల్ల అంతా సాఫీగా సాగుతుందని అధికార యంత్రాంగం చెబుతోంది.

48 గంటలకు ముందు దరఖాస్తు..

ఎన్నికల సమయంలో అభ్యర్థులు, పార్టీల నాయకులకు ప్రతి నిమిషం విలువైనదనే చెప్పాలి. ఈ మేరకు సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహణ కోసం నిర్ణీత తేదీకి 48 గంటల ముందు సువిధ యాప్ ద్వారా పూర్తి వివరాలతో దరఖాస్తు చేసుకోవాలి. ఎక్కడ సభ నిర్వహించనున్నారు, ర్యాలీ అయితే ఎక్కడి నుంచి ఎక్కడికి వరకు సాగుతుంది.. ఎన్ని వాహనాలు పాల్గొంటాయి. తదితర అంశాలతో సువిధ యాప్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఆపై అధికారులు అన్ని వివరాలు పరిశీలించి అనుమతులు జారీ చేస్తారు.

ఎక్కడికక్కడే అనుమతి..

ఆదిలాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని కుమరం భీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్ అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఈ మేరకు సువిధ యాప్ ద్వారా అందే దరఖాస్తులను సభ, ర్యాలీ జరిగే ప్రాంతం ఆధారంగా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు అనుమతి ఇస్తారు.

మొదటి దరఖాస్తుకే ప్రాధాన్యం..

సభలు, సమావేశాల నిర్వహణకు ఒకటి కంటే ఎక్కువ పార్టీలు ఒకే మైదానాన్ని ఎంచుకుంటే మొదటి అందిన దరఖాస్తుకే అధికారులు ప్రాధాన్యం ఇస్తారు, గెస్ట్‌హౌజ్‌ల విషయంలోనూ ఇదే నిబంధన పాటిస్తారు.

కాగజ్‌నగర్‌లో భానుడి ప్రతాపం

● బయటకు రావడానికి జంకుతున్న ప్రజలు
● నిర్మానుష్యంగా మారుతున్న రోడ్లు

కాగజ్‌నగర్, ఏప్రిల్ 22: కాగజ్‌నగర్ పట్టణంలో ఎండ తీవ్రత పెరిగిపోతోంది. ఉదయం 8నుంచే బానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. ఎండల తీవ్రతతో అత్యవసరమైతేనే ప్రజలు బయటకు వస్తున్నారు. మధ్యాహ్నం వేళ దీంతో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారిపోతున్నాయి. మూడు రోజులుగా ఉష్ణోగ్రతలు 40డిగ్రీలకు దాటి నమోదవు తున్నాయి. ఇప్పుడే ఇలా ఉంటే మే నెలలో ఎండల తీవ్రత ఎలా ఉంటుందోనని పట్టణవాసులు ఆందోళన చెందుతున్నారు.


నిర్మానుష్యంగా మారిన ఎస్పీఎం ఓల్డు కాలనీ రోడ్డు

పార్టీ పటిష్ఠానికి పనిచేద్దాం

● ఎమ్మెల్సీ దండే విఠల్


బీఆర్ఎస్‌లో చేరిన వారికి పార్టీ కండువా కప్పుతున్న ఎమ్మెల్సీ దండే విఠల్

పెంచికలపేట, ఏప్రిల్ 22: పార్టీ పటిష్ఠత కోసం పనిచేద్దామని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో లోడ్పల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరడంతో వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.

కొత్త, పాత తేడా లేకుండా పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. వరుసగా పార్లమెంట్, పంచాయతీ, మున్సిపాలిటీ ఎన్నికలు ఉంటాయని పార్టీ కోసం పనిచేసే వారికి అన్ని రకాలుగా అండగా ఉంటూ స్థానికసంస్థల్లో గెలిపించుకుంటానని కార్యకర్తలకు ధీమా వ్యక్తం చేశారు.

కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పార్టీ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీమెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, రాజన్న, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు


పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి

మందమర్రిటౌన్, ఏప్రిల్ 22: మందమర్రికి చెందిన మాజీ సర్పంచు తిరుపతిరెడ్డి, మల్లయ్య వారి అనుచరులు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు ఇవ్వగా ఐదుగ్యారంటీలను విజయవంతంగా అమలు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు దుర్గం నరేష్, గుడ్లరమేష్, బండి సదానందంయాదవ్, కడారి జీవన్, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని స్థానిక కాంగ్రెస్ నాయకుడు కేశవులు కుమార్తెవివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. నాయకులు దుర్గంనరేష్, బండిసదానందం, గుడ్లరమేష్, కడారిజీవన్‌ఉన్నారు.

మందమర్రిరూరల్:మండలంలోని అందుగులపేట మాజీసర్పంచులు ఏనుగుతిరుపతిరెడ్డి, లింగాల మల్లయ్య సోమవారం కాంగ్రెస్‌పార్టీలో చేరారు. వీరికి చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలోచేరిన వారు పార్లమెంట్ కాంగ్రెస్‌అభ్యర్థి గెలుపుకోసం కృషి చేయాలన్నారు.

ఏసీసీ: మంచిర్యాల పట్టణంలోని విశ్వనాథఆలయ కమిటీ మాజీచైర్మన్ దొంతుల ముకేష్, చకినారపు అనిల్ సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు, పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీలు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

విజేతలకు బహుమతులు అందజేత

ఏసీసీ, ఏప్రిల్ 22 : మంచిర్యాల ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ విజేతలకు సోమవారం బహుమతులు అందించారు. పాత మంచిర్యాలలోని మున్సిపల్ గ్రౌండ్‌లో గురు క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో గత పది రోజుల నుంచి నిర్వహించిన ఈ టోర్నమెంట్ సోమవారం ముగిసింది. ఫైనల్‌లో సీఎస్‌కే , ఆర్‌సీబీ జట్లు తలపడగా సీఎస్‌కే జట్టు విజేతగా నిలువగా ఆర్‌సీబీ జట్టు రన్నర్‌గా నిలిచింది. బహుమతుల ప్రధానోత్సవానికి అంజనిపుత్ర ప్రైవేటు లిమిటెడ్ చైర్మన్ గుర్రాల శ్రీధర్, ఎండీ పిల్లి రవి, మున్సిపల్ చైర్మన్ రావుల ఉప్పల య్య, తవక్కుల్ విద్యాసంస్థల అధినేత అబ్దుల్ అజీజ్‌లు విజేత జట్టుకు లక్ష రూపాయలు , రన్నర్ జట్టుకు రూ. 50 వేలు అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు తూముల నరేష్, బొలిశెట్టి కిషన్, తూముల ప్రభాకర్, దుర్గా ప్రసాద్ , శివకిరణ్ ,ప్రశాంత్ పాల్గొన్నారు.



జిల్లాలో 44.4డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు

ఆసిఫాబాద్, ఏప్రిల్ 22: జిల్లాలో సోమవారం 44.4డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. కాగజ్‌నగర్ మండలంలో 44.4డిగ్రీలు, కౌటాల, కెరమెరి మండలాల్లో 43.4డిగ్రీలు, పెంచికలపేటలో 43.2డిగ్రీలు, ఆసిఫాబాద్‌లో 43.0డిగ్రీలు, వాంకిడిలో 42.6డిగ్రీలు, సిర్పూర్(టి), రెబ్బెన, దహెగాం మండలాల్లో 42.4డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.

మొన్న కాంగ్రెస్..నిన్న సొంత గూటికి

తిర్యాణి, ఏప్రిల్ 22: మండలానికి చెందిన మాజీ సర్పంచ్ దిందర్శ తిరిగి బీఆర్ఎస్‌పార్టీలో చేరారు. ఆదివారం కాంగ్రెస్‌పార్టీలో చేరగా సోమవారం మళ్లీ బీఆర్ఎస్‌లోకి రావడంతో జడ్పీటీసీ చంద్రశేఖర్, ఆత్రం సక్కు తనయుడు అంకిత్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు బుచ్చన్న, లచ్చన్న, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

రైలు నుంచి పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

సిర్పూర్(టి), ఏప్రిల్ 22: సిర్పూర్(టి)-వేంపల్లి రైల్వే స్టేషన్ల మధ్య డౌన్‌లైన్ ట్రాక్ పక్కన గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైందని రైల్వే హెడ్ కానిస్టేబుల్ సురేష్‌గౌడ్ తెలిపారు. మృతుడి వయస్సు 35సంవత్సరాల వరకు ఉంటుందని, తెల్లని, సన్నని డబ్బాల బ్లాక్ షైంట్ ధరించి ఫ్రెంచ్ గడ్డం కలిగి ఉన్నాడు. మృతదేహాన్ని సిర్పూర్(టి) మార్చురీలో భద్రపరిచినట్లు తెలిపారు.

అలంకారప్రాయంగా.. క్రీడా మైదానాలు

• నిర్వహణ శూన్యం • మైదానాల్లో పెరిగిన పిచ్చి మొక్కలు • నిరుపయోగంగా క్రీడాకిట్లు



వాంకిడి క్రీడామైదానం బోర్డు

వాంకిడి, ఏప్రిల్ 22: గ్రామీణప్రాంత విద్యార్థులు, యువత క్రీడల్లో రాణించాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం ఊరూరా తెలంగాణ క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసింది. ఇందుకోసం రూ.లక్షల్లో వ్యయం చేసింది. వాటిని ఏర్పాటు చేసినప్పటి నుంచి నిర్వహణ పట్టించుకోకపోవడం, కొన్ని మైదానాలు ఆటలకు అనువుగా లేకపోవడంతో నిర్దేశించిన లక్ష్యం నెరవేరడంలేదు. అనేక పంచాయతీల్లో క్రీడాప్రాంగణాల సౌకర్యాల కల్పనలో అధికారులు పట్టించుకోకపోవడంతో అవి అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నాయి.

జిల్లాలో ఇదీ పరిస్థితి..

జిల్లాలోని 15మండలాల్లో 1102క్రీడాప్రాంగణాలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. వీటిలో 902ప్రాంగణాలకు ప్రభుత్వస్థలం గుర్తించగా మిగితా 200ప్రాంగణాలకు ప్రభుత్వ స్థలాలను గుర్తించలేదు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 878 క్రీడా ప్రాంగణాలను పూర్తిచేసినట్లు అధికారుల లెక్కలు తెలుపుతునప్ప టికీ క్షేత్రస్థాయిలో మాత్రం ఎక్కడా అన్ని విధాల సౌకర్యాలు కల్పించిన దాఖలాలు లేవు. ఒక్కో ప్రాంగణలో భూమి చదును చేసేందుకు, మొక్కలు నాటేందుకు సౌకర్యాల కల్పనకు రూ.2లక్షల చొప్పున ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. అనేక ప్రాంగణాల్లో నామ్‌కే వాస్తేగా పనులు చేసి అధికారులు చేతులు దులుపినట్లు ఆరోపణలు ఉన్నాయి.

క్రీడా ప్రాంగ ణాలపై అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తుండడంతో అధికారులు బోర్డులు ఏర్పాటు చేసి రికార్డుల్లో మాత్రం పనులు పూర్తి అయినట్లు చూపిస్తున్నారు. దీంతో చాలా మైదానాలు చదును చేయక పోగా పిచ్చి మొక్కలతో దర్శనమిస్తున్నాయి. కొన్ని ప్రాంగణాలు గ్రామాలకు దూరంగా ఉండి కనీసం సరైన రహదారి సైతం లేకుండా ఉన్నాయి.

నిరుపయోగంగా కిట్లు..

క్రీడాప్రాంగణాల కోసం గత ప్రభుత్వం జిల్లాకు 937క్రీడాకిట్లను మంజూరు చేసింది. ఒక్కో కిట్లో క్రికెట్, వాలీబాల్ కిట్, టీషర్టులు, మూడు జతల డంబెల్స్‌తో పాటు మొత్తం 23 రకాల ఆట పరికరాలు ఉన్నాయి. గ్రామ పంచాయతీల వారీగా అధికారులు కిట్లను పంపిణీచేశారు. ప్రస్తుతం క్రీడా మైదానాలు ఆటలకు అనువుగా లేకపోవడంతో వాటిని వినియోగించుకోలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో క్రీడా కిట్లు పంచాయతీల్లో మూలకు చేరాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ఉపాధిహామీ వేతనాలు మంజూరు చేయాలి



వేతనాలు మంజూరు చేయాలని కోరుతున్న కూలీలు

జైనూర్, ఏప్రిల్ 22: ఉపాధి హామీ పథకంలో పనులు చేస్తున్నటికి తమకు కూలి డబ్బు రావడం లేదని, అధికారులకు ఎంత చెప్పిన పట్టించుకోవడం లేదని మండలంలోని భుసిమెట్ట(ముక్కెరగూడ) కూలీలు వాపోయారు. ముక్కెర గూడ గ్రామంకూలీలు సోమవారం విలేకర్లతో మాట్లాడారు. 15రోజుల క్రితం వ్యవసాయ పనులు ముగించుకుని, కుటుంబపోషణ నిమిత్తం ఉపాధి పనులకు వెళ్తే సకాలంలో డబ్బులు ఇవ్వడం లేదన్నారు. దీంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా కూలి చెల్లించాలని పలుమార్లు అధికారులను వేడుకుంటున్నప్పటికీ వారు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అధికారులు వెంటనే వేతనాలు మంజూరు చేయాలన్నారు. లేకపోతే ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు.

అడవులు, వన్యప్రాణుల సంరక్షణకు పాటుపడాలి



అవగాహన కల్పిస్తున్న అటవీ అధికారులు

తిర్యాణి, ఏప్రిల్ 22: మండలంలోని మొర్రిగూడ గ్రామంలో సోమవారం అటవీ అధికారులు అడవులు, వన్యప్రాణుల సంరక్షణ, అడవులతో మానవులకు ఉన్న సంబంధం తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సెక్షన్ అధికారి మహేందర్ మాట్లాడుతూ గ్రామస్థులు సమీప అటవీలో అటవీ హక్కు పత్రాలతో వ్యవసాయం చేసే వారు హద్దులు చెదరకుండా, నిప్పుపడకుండా చూడాలన్నారు. ఇష్టానుసారంగా చెట్లు కొట్టవద్దని, పశువుల కాపలాదారులు పవువులను తమకు కేటాయించిన స్థలంలోనే మేపాలని సూచించారు. కార్యక్రమంలో అటవీఅధికారులు సువర్ణ, రవీందర్, మాజీ సర్పంచ్ లచ్చు, జంగుపటేల్, భగవంతరావు, గోపాల్, దౌలత్, లఘుపతి తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి: కలెక్టర్



ఆసుపత్రిని సందర్శిస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, ఏప్రిల్ 22: ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సూపరింటెండెంట్ చెన్న కేశవులుతో కలిసి పరిశీలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. వైద్యులు, సిబ్బందితో సేవలు, పలు అంశాలపై సూచనలు, సలహాలు చేశారు. సమయపాలన పాటిస్తూ రోగులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాలు, టాయిలెట్లు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ఎప్పటికప్పుడు శానిటైజేషన్ చేయాలన్నారు. ఎండతీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రజలు వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందన్నారు. దీనిపై ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు ప్రజల్లోకి వెళ్లి అవగాహన కల్పించాలన్నారు. ఎండవేడి వల్ల అస్వస్థతకు గురైనప్పుడు ముందుగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేయాలన్నారు. ఉపాధిహామీ కూలీలను నిత్యం అప్రమత్తం చేస్తుండాలని తెలిపారు. బయటకు వెళ్లేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేయాలన్నారు. ఆసుపత్రుల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. వైద్యులతో పాటు కిందిస్థాయి సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని తెలిపారు. రోగులపట్ల మానవత్వంతో వ్యవహరించాలని అన్నారు. ఆసుపత్రిలోని రికార్డుల్లో ఎప్పటికప్పుడు వివరాలను నమోదు చేయాలన్నారు. పెండింగ్ లేకుండా చూడాలన్నారు. ఆసుపత్రిలో నిర్మిస్తున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి సత్వరమే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో తుకారాం భటల్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ నాగార్జునచారి, ఆసుపత్రి సూపరింటెండెంట్ చెన్న కేశవులు, ఇంజనీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలల్లో అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలి

ఆసిఫాబాద్ రూరల్/వాంకిడి: జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను మే31లోగా పూర్తి చేయాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం రాజురా మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను, వాంకిడి మండలంలోని బోర్డాగ్రామంలోని అమ్మ ఆదర్శ పాఠశాలను అదనపుకలెక్టర్ దీపక్ తివారితో కలసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సహాయక ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో తయారు చేసిన ప్రతిపాదనలలో పొందుపరిచిన అంశాలను సూక్ష్మంగా పరిశీలించి ఇంజనీరింగ్ అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో భాగంగా విద్యుదీ కరణ, తాగునీరు, మరమ్మతుల పను లను చేపడతామన్నారు. ఈ క్రమంలో వేసవి సెలవుల్లో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలికవసతుల కల్పనపై అధికారులు ప్రత్యేకదృష్టి సారించాలని తెలిపారు. పాఠశాలలో చేపట్టాల్సిన అత్యవసర పనులను ప్రాధాన్యతనిచ్చి ప్రతిపాదనలను రూపొందించాలన్నారు. తాగునీటి కొరకు పాఠశాలలో ఉన్న చేతి పంపులలోనే సబ్మెర్సిబుల్ మోటారును బిగించి బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రూఫ్ లీకేజీని అరికట్టేందుకు కెమికల్ ట్రీట్మెంట్‌ను చేయాలని తెలిపారు. మరమ్మతు పనుల్లో నాణ్యత లోపించకుండా పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో డీఈవో అశోక్, సెక్టోరల్ అధికారి భరత్ కుమార్, జిల్లా అదనపు గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రామకృష్ణ, డీవైఈఈ శ్రీనివాస్, ఎస్ఈ గిరీష్, ఎంపీడీవో, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



వాంకిడిలో అమ్మ ఆదర్శ పాఠశాలలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఘనంగా హనుమాన్ జయంతి



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ఆసిఫాబాద్, ఏప్రిల్ 22: జిల్లా కేంద్రంలోని జన్కాపూర్ ఆంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ జయంతిని ముందురోజు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. స్వామి వారి ఆలయం ఎదుట జెండా ఎగురవేసి నవగ్రహ స్థాపనపూజ, సహస్ర తమలాపత్ర, ఫలపుష్పార్చన, మంగళహారతి, మహామంత్రం, తీర్థప్రసాద వితరణ, మహాప్రసాదం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు రాంచందర్, గురుస్వామి రవి, నరేష్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌వోబీ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



ఆర్‌వోబీ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు

సిర్పూర్(టి), ఏప్రిల్ 22: కాగజ్‌నగర్-సిర్పూర్(టి) మధ్య వేంపల్లి సమీపంలో నిర్మిస్తున్న రైల్వే ఓవర్‌బ్రిడ్జి, రోడ్డు బీటీ రెన్యూవల్ పనులను సోమవారం సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌వోబీ, రోడ్డు పనులు పూర్తైతే ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగు పడుతుంద న్నారు. అలాగే వేంపల్లి గ్రామం వద్ద గ్రామస్తుల కోరిక మేరకు స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

గంజాయి పట్టివేత

సిర్పూర్(యు), ఏప్రిల్ 22: మండలకేంద్రంలో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా ముగ్గురు వ్యక్తుల వద్ద 700 గ్రాములు గంజాయిని లభించినట్లు జైనూర్ సీఐ అంజయ్య సోమవారం తెలిపారు. వివరాలిలా ఉన్నాయి.. ముగ్గురు వ్యక్తులు బైక్‌పై గంజాయిని తీసుకెళ్తున్నట్లు సమాచారం అందగా పోలీసులు తనిఖీలు నిర్వహించి పట్టుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాం డ్‌కు పంపినట్లు సీఐ తెలిపారు.

లైసెన్సు లేని చిట్టీ వ్యాపారులపై పోలీసుల నిఘా

కాగజ్‌నగర్, ఏప్రిల్ 22: లైసెన్సు లేని చిట్టీ వ్యాపారులపై పోలీసులు నిఘా పెట్టారు. వారం రోజుల క్రితం జిల్లా వ్యాప్తంగా దాడులు నిర్వహించి రూ.24లక్షలు నగదును స్వాధీనం చేసుకొని ముగ్గురిపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ దాడుల తర్వాత పోలీసులు ఇంకా ఎంత మంది చిట్టీలు నడుపుతున్నారు? ఎంత మంది వడ్డీ వ్యాపారులున్నారు..? ఎంతెంత వడ్డీకి డబ్బులు ఇస్తున్నారనే కోణంలో విచారణ చేస్తున్నారు. పట్టణంలో బడా వ్యాపారులు మూడు నుంచి పదిశాతం మేర వడ్డీ వసూలు చేస్తున్నట్టు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. వడ్డీ డబ్బులు కట్టలేని వారిని కొంతమంది వ్యాపారులు మానసిక వేధింపులకు గురి చేస్తున్నారు. మరికొంత మంది కేసులు పెడుతామని భయభ్రాంతులకు గురి చేస్తున్నట్టు సమాచారం. వాస్తవంగా ఫైనాన్స్ నిర్వహించాలంటే రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. రిజిస్టరైన వ్యాపారితాను నిర్వహిస్తున్న చిట్టీలో సభ్యులు ఎంతమంది ఉన్నారు. చిట్టీల డబ్బులు ఎంత? జీఎస్టీ ఎంత కట్ అవుతుందన్న అంశాలు ఆన్‌లైన్‌లో పొందుపర్చాల్సి ఉంటుంది. అలాగే ప్రతి ఆర్థిక సంవత్సరం ఇన్‌కం ట్యాక్స్ కట్టాల్సి ఉంటుంది. అయితే రిజిస్ట్రేషన్ చేసుకోని వారు ఇవేవి చెల్లించడం లేదు. దీంతో ప్రభుత్వానికి ఆర్థికంగా నష్టం చేకూరుతోంది. ఇదే విషయమై పట్టణ సీఐ శంకరయ్య మాట్లాడుతూ లైసెన్సు లేకుండా చిట్టీదందాను చేయరాదన్నారు. ఎవరైనా చిట్టీ నిర్వాహకులు, వడ్డీ వ్యాపారులు బెదిరిస్తే తమ దృష్టికి తేవాలన్నారు.

ఎమ్మెల్యే హరీష్‌బాబును విమర్శిస్తే ఊరుకోము

• బీజేపీ మండల నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

చింతలమానేపల్లి, ఏప్రిల్ 22: ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబును కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శిస్తే ఊర్కునేది లేదు అని మండల బీజేపీ నాయకులు సోమవారం హెచ్చరించారు. మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుడు రావి శ్రీనివాస్‌తోపాటు ఇతర నాయకులు ఎమ్మెల్యే హరీష్ బాబు, ఆయన కుటుంబసభ్యులను నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. త్వరలోనే వారికి బుద్ధి చెప్తామన్నారు. కొందరు నాయకులు అధికారం కోసం ఓడిపోయిన వెంటనే అధికారపార్టీలోకి వెళ్లి మాట్లాడుతున్నారని అన్నారు. అధికారం లేక కనీసం రెండు, మూడు నెలలు కూడా వారు ఉండలేరన్నారు. గతంలో సిర్పూర్ నియోజకవర్గం అక్రమ దందాలకు అడ్డాగా ఉండేదన్నారు.

ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధి కోసం పని చేస్తున్నారని, వందకోట్ల నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి మంజూరైన నిధులతోనే అభివృద్ధి చెందుతోందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు చౌదరి రంగన్న, చందు, చాప్లె సుధాకర్, సత్తయ్య, పవన్ పురోహిత్, నగపురె మోహన్, శ్రీమన్నారయణ, సత్తు తుకరాం, కుకడ్‌కర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

జైనూర్, ఏప్రిల్ 22: సీఎం రేవంత్‌రెడ్డి ఆదిలాబాద్ బహిరంగసభకు సోమవారం కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లారు. అంతకుముందు మండలపార్టీ అధ్యక్షుడు అబ్దుల్ ముకీద్, మాజీఎంపీటీసీ రమేష్, హైమద్‌ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అయ్యుబ్‌ఖాన్ తదితరులు మారుమూల గ్రామాల్లో తిరిగి భారీజన సమీకరణ చేశారు. అనంతరం అబ్దుల్ ముకీద్ మాట్లాడుతూ ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు ఆదిలాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు సుద్దాల శ్రీనివాస్, సుద్దాల ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.



వెల్డర్ అభ్యర్థులకు అవకాశం కల్పించండి

శ్రీరాంపూర్, ఏప్రిల్ 22: సింగరేణి వెలువరించే ఎక్స్‌టర్నల్ ఉద్యోగ నోటిఫికేషన్లలో వెల్డర్ అభ్యర్థులకు అవకాశం కల్పించేలా సంబంధిత అధికారులను ఆదేశించాలని కోల్‌బెల్ట్ ప్రాంత యువకులు శ్రీపెల్లి రాజు, భైరోజు కృష్ణచారి, శంకర్, నాగరాజు, తదితరులు మంత్రి శ్రీధర్‌బాబుకు విన్నవించారు. ఈ మేరకు ఆయనకు గోదావరిఖనిలో వినతిపత్రం అందించి తమ సమస్యలు తెలిపారు. సింగరేణి ప్రాంతానికి చెందిన నిరుద్యోగులమని, తాము ఐటిఐ వెల్డర్ ట్రేడ్ చదివి శిక్షణ పొందామన్నారు. సింగరేణి సంస్థ ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తున్నా అందులో ఎలక్ట్రీషియన్, ఫిట్టర్ అభ్యర్థులకు మాత్రమే అవకాశం కల్పిస్తున్నారని పేర్కొన్నారు. వెల్డర్ అభ్యర్థులకు కూడా ఉద్యోగాలు కల్పించి న్యాయం చేయాలని కోరారు. దీనిపై మంత్రి శ్రీధర్‌బాబు సానుకూలంగా స్పందించినట్లు యువకులు తెలిపారు.

ఈదురు గాలుల బీభత్సం



ఎగిరిపోయిన ఇళ్లపై కప్పు రేకులు

కౌటాల, ఏప్రిల్ 22: మండలంలో ఆదివారం రాత్రి ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. దీంతో విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగిపడ్డాయి. ఇళ్లపైప్పులు ఎగిరిపోయాయి. మొగడ్‌దగడ్ గ్రామంలో చెట్లు, విద్యుత్‌స్తంభాలు ఇళ్లపై విరిగిపడ్డాయి. ఇళ్లపై, ప్రధానరహదారిపై చెట్లు విరిగిపడడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. చాలాచోట్ల విద్యుత్‌స్తంభాలు విరిగిపడడంతో ఆదివారంరాత్రి నుంచి సోమవారం మధ్యాహ్నం వరకు విద్యుత్‌సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ముత్యంపేటలో ఈదురుగాలులకు రామచిలుకలు మృతిచెందాయి. చాలా ఇళ్లపై చెట్లు విరిగిపడడంతో ఆస్తినష్టం జరిగింది.



మృతి చెందిన రామచిలుకలు







విరిగి పడ్డ విద్యుత్ స్తంభాలు, చెట్లు